

# జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలి

- ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరేలా చూడాలి
- ఫార్మర్ రిజిస్ట్రీ పనులు వేగవంతం చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

11

# కర్ణాటక చిన్నారికి మంత్రి దామోదర చేయూత

- నిమ్స్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించిన మంత్రి
- సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాప కుటుంబం



7

తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, జులై 11, 2025 | సంపుటి-1 సంచిక-211 పేజీలు-12
The Largest Readers Local Digital Daily



అవంతిక కనుసైగల్లో ఇరిగేషన్ శాఖ

# ఎన్‌వోసీ జారీలో మాయాజాలం!

అగ్నికి ఆజ్యం తోడైనట్లుగా అవంతిక ఫైడ్ వాల్స్ సంస్థ అక్రమాలకు అధికారులు తోడయ్యారు...తమకు కావాల్సింది ముట్టజెప్పితే నిబంధనలు, జీవోలు అన్నీ వారికి అనుకూలంగా మారతాయి... ప్రకృతి వనరులను అప్పనంగా కాజేసే అక్రమార్కులకు అధికారుల అండదండలు తోడైతే వారిని ఆపేదెవరు.. అవంతిక వ్యవహారంలో ఇరిగేషన్ శాఖ అధికారులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు... సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ ఇచ్చిన సర్వే రిపోర్టను తలదన్నేలా మరో నివేదికను తయారు చేసి మాయాజాలం సృష్టించారు... రికార్డుల్లో ఉన్న లెక్కలు మార్చివేసి తాము ఇచ్చిన నివేదికనే అమలు చేయడంలో ఇరిగేషన్ శాఖ అధికారులు సిద్ధహస్తులని నిరూపించుకున్నారు... దశాబ్దాలుగా ఉన్న కాలువను దారి మళ్ళించడమే కాకుండా దాని పరిధిని సైతం అక్రమా ర్కులకు అనుకూలంగా మార్చడం విస్మయానికి గురి చేస్తోంది... తమ జేబులు నిండితే చాలని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా ఇరిగేషన్ అధికారుల తీరును ఎండగట్టేవారు లేకుండా పోయారు... ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు మౌనం పాటించడం వెనుక వారి వాటా ఎంతో అర్థం చేసుకోవచ్చు... సిరి దినపత్రికలో అవంతిక అక్రమాలపై వరుస కథనాలు ప్రచురిస్తున్నా ఇటు పాలకుల్లో గానీ, అటు ఉన్నతాధికారుల్లో ఎలాంటి చలనం కలగడం లేదు... వరద కాలువను భౌతికంగా అవంతిక మాయం చేస్తే ఇరిగేషన్ శాఖ అధికారులు రికార్డుల్లో మాయం చేసి స్వామి భక్తి చూపించారు...

(రామచంద్రాపురం-సిరిన్యూస్)

వివరాలు 3లో

- వరద కాలువను మాయం చేసిన అక్రమార్కులు
- ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాలు బేఖాతరు
- జాయింట్ కలెక్టర్ నివేదికనే మార్చేసిన మాయగాళ్లు
- అడ్డదారిలో ఎన్‌వోసీ జారీ
- 13.8 మీటర్ల కాలువను 3.5 మీటర్లు మార్చిన అధికారులు
- తాయిలాల ముసుగులో వనరుల ధ్వంసం
- నిబంధనలు తుంగలో తొక్కినా పట్టించుకునేది ?
- విజిలెన్స్ అధికారులను తప్పుదోవ పట్టించిన ఘనులు
- జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని ప్రజల విజ్ఞప్తి







# డబుల్ ఇల్లు కలేనా?

- మండలానికి 508 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు
- 225 డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తి.. లబ్ధిదారులకు అందించింది 80 ఇళ్లు మాత్రమే
- మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

5



2

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

- భూ బాధితుడి వద్ద రూ.65వేలు డిమాండ్ చేసిన జహీరాబాద్ నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ తహసీల్దార్
- లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- నిందితుల అరెస్టు, నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు

# సిరి కథనం నిజమైంది!

ముందే హెచ్చరించిన సిరి




- ఏసీబీ చేతిలో అక్రమార్కుల చిట్టా
- సంగారెడ్డి జిల్లాపైనే ప్రత్యేక ఫోకస్
- త్వరలో మరికొన్ని శాఖల్లో దాడులు ?

అవినీతి నిరోధక శాఖాధికారులు అవినీతి అధికారుల భరతం పట్టనున్నారు. ఈ విషయాన్ని గత నెల 17న సిరి దినపత్రికలో పతాక శీర్షికలో ఏసీబీ ట్రాప్‌లో నెక్ట్స్ ఎవరు..? అనే కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. అన్నట్లుగా జహీరాబాద్ నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ తహసిల్దార్, డ్రైవర్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవినీత అధికారుల చిట్టా ఏసీబీ చేతికి చిక్కిందని ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.

- (సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)

2




సిరి ఎఫెక్ట్

# సిరి కథనం నిజమైంది!

- ఏసీబీ చేతిలో అక్రమార్కుల చిట్టా
- సంగారెడ్డి జిల్లాపైనే ప్రత్యేక ఫోకస్
- త్వరలో మరికొన్ని శాఖల్లో దాడులు ?

## ముందే హెచ్చరించిన సిరి

(సంగారెడ్డి ప్రతినిధి -సిరిన్యూస్): అవినీతి నిరోధక శాఖాధికారులు అవినీతి అధికారుల భరతం పట్టనున్నారు. ఈ విషయాన్ని గత నెల 17న సిరి దినపత్రికలో పతాక శీర్షికలో ఏసీబీ ట్రాప్‌లో నెక్ట్స్ ఎవరు..? అనే కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. అన్నట్లుగా జహీరాబాద్ నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ తహసీల్దార, డ్రైవర్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవినీతి అధికారుల చిట్టా ఏసీబీ చేతికి చిక్కిందని ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలో చాలా శాఖలో అవినీతి అధికారులు ఇష్టారీతిగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అవినీతి అధికారులను టార్గెట్ చేస్తూ ఏసీబీ నిఘా పెంచడంతో అధికారుల్లో ఆందోళన కలుగుతోంది. ఏసీబీ అధికారుల వరుస దాడులు జరుగుతున్నట్లు ప్రచారం నెలకొనడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, పోలీసు శాఖ, రవాణా శాఖ, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులపై ఏసీబీ సోదాలు జరగడం, నలుగురు అధికారులు పట్టుబడ్డారు. దీంతో మిగితా శాఖ ఉద్యోగులు అప్రమత్తమవుతున్నారు. ప్రతిరోజు ఎక్కడ, ఏ ప్రాంతం, ఏ శాఖ నుంచి ఏసీబీ అధికారులకు ట్రాప్ అయినట్లు వినవలసి వస్తుందోనని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

## సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక నజర్..?

రెవెన్యూ పరంగా సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ ఆదాయ వనరులు నిండుగా ఉంటాయన్న ఉద్దేశంతో ఎక్కువమంది ప్రభుత్వ అధికారులు సంగారెడ్డి ప్రభుత్వ శాఖలలో పనిచేయడానికి మెగ్గుచూపుతూ ఉంటారు. అదే సమయంలో ఏసీబీ అధికారులు సైతం ఇక్కడ పనిచేసి ఆదాయానికి మించి ఆస్తులున్న ప్రభుత్వ అధికారుల చిట్టా తయారు చేస్తున్నారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అక్రమ ఆస్తులను కూడబెట్టుకున్న అధికారులు వివిధ శాఖల్లో కలిపి పెద్ద మొత్తంలో ఉన్నారని సమాచారం ప్రభుత్వానికి అందింది. వారి వివరాలన్నీ సేకరించి దగ్గర పెట్టుకున్నారు. వారిపైన ఎప్పుడైనా దాడులు జరపొచ్చని సమాచారం.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

- భూ బాధితుడి వద్ద రూ.65వేలు డిమాండ్ చేసిన జహీరాబాద్ నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ తహసీల్దార్
- లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- రూ.లక్ష డిమాండ్ చేసిన డ్రైవర్‌ని సైతం అదుపులోకి..
- నిందితుల అరెస్టు, నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు



**జహీరాబాద్, జూలై 10(సిరిన్యూస్)** అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నిమ్జ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సతీష్, డ్రైవర్ దుర్గయ్యలు బాధితుని నుండి రూ.65వేల లంచం తీసుకుంటుండగా గురువారం ఏసీబీ మెదక్ యూనిట్ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం...జహీరాబాద్ నిమ్జ్‌లో భూ సేకరణ చేపట్టగా హుసెల్లి గ్రామంలోని ఓ రైతు 3.21 ఎకరాల భూమిని కోల్పోయారు. భూమి కోల్పోయిన బాధితునికి ప్రభుత్వం నుండి పరిహారం ఇప్పించాలని అధికారులను ఆశ్రయించగా అతనికి రూ.52 లక్షల చెక్కును పొందేందుకు నిమ్జ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజారెడ్డి బాధితుని నుండి గతంలో రూ.50వేలు లంచంగా డిమాండ్ చేసినట్లు తెలిపారు. అలాగే డిప్యూటీ తహసీల్దార్ సతీష్ అధికారిక సహాయానికి బహుమతిగా రూ.15వేలు డిమాండ్ చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా ఉన్నతాధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నఫిర్యాదుదారుడి సోదరుడి పనిని పూర్తి చేస్తామని నిమ్జ్ డ్రైవర్ దుర్గయ్య మరో రూ.లక్ష డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాగా ఏసీబీ అధికారుల పథకం ప్రకారం బాధితుని నుండి అధికారులు రసాయనం కలిపిన రూ.15వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడగా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులైన అధికారులను అరెస్టు చేసి హైదరాబాద్‌లోని నాంపల్లిలోని ఏసీబీ కోర్టుకు హాజరుపర్చినట్లు తెలిపారు.

అగ్నికి ఆజ్యం తోడైనట్లుగా అవంతిక ప్రైడ్ వాల్స్ సంస్థ అక్రమాలకు అధికారులు తోడయ్యారు... అవంతిక వ్యవహారంలో ఇరిగేషన్ శాఖ అధికారులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు.. సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ ఇచ్చిన సర్వే రిపోర్టను తలదన్నేలా మరో నివేదికను తయారు చేసి మాయాజాలం సృష్టించారు... సిరి దినపత్రికలో అవంతిక అక్రమాలపై వరుస కథనాలు ప్రచురిస్తున్నా ఇటు పాలకుల్లో గానీ, అటు ఉన్నతాధికారుల్లో ఎలాంటి చలనం కలగడం లేదు... వరద కాలువను భౌతికంగా అవంతిక మాయం చేస్తే ఇరిగేషన్ శాఖ అధికారులు రికార్డుల్లో మాయం చేసి స్వామి భక్తి చూపించారు.

(రామచంద్రాపురం-సిరిన్యూస్)



అవంతిక కనుసైగల్లో ఇరిగేషన్ శాఖ

# ఎన్‌వోసీ జారీలో మాయాజాలం !

- వరద కాలువను మాయం చేసిన అక్రమార్కులు
- ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాలు బేఖాతరు
- జాయింట్ కలెక్టర్ నివేదికనే మార్చేసిన మాయగాళ్లు
- అడ్డదారిలో ఎన్‌వోసీ జారీ
- 13.8 మీటర్ల కాలువను 3.5 మీటర్లు మార్చిన అధికారులు
- తాయిలాల ముసుగులో వనరుల ధ్వంసం
- నిబంధనలు తుంగలో తొక్కినా పట్టింపేది ?
- విజిలెన్స్ అధికారులను తప్పుదోవ పట్టించిన ఘనులు
- జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని ప్రజల విజ్ఞప్తి






## జిల్లా కలెక్టర్ స్పందించరా ?

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బంధంకొమ్ము వరద కాలువు కనుమరుగు చేసి యథేచ్ఛగా అవంతిక సంస్థ బహుళ అంతస్థులను నిర్మిస్తున్న విషయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అవంతిక సంస్థ మెప్పు కోసమే..వారిచ్చే తాయిలాల కోసమే మంజూరు చేసిన ఎన్‌వోసీపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వరద కాలువను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. లేనిపక్షంలో వానాకాలంలో వరద నీటి ప్రవాహం పెరిగిపోయి భారీ ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.










అడిషనల్ కలెక్టర్ చేసిన సర్వే రిపోర్టు

అమీన్‌పూర్ పట్టణంలోని 467 సర్వే నంబర్ గుండా దాదాపు 18 మీటర్ల సర్‌ప్లస్ కాల్వ వెళ్తున్నట్లు విలేజ్ మ్యాప్‌లో స్పష్టంగా ఉంది. సర్వే నంబర్ 467 గుండా ప్రవహించే ఈ కాల్వ కొద్దిదూరం వెళ్లాక సర్వే నంబర్ 468, 470 లోకి ప్రవేశించి రెండు మత్తడి కాల్వలుగా విడిపోయింది. గ్రామనక్ష ప్రకారం రెండుగా విడిపోయిన కాల్వ అక్కడ 12 మీటర్ల వెడల్పు ఉండాలి. కానీ కాలువలు ఆక్రమణకు గురవుతున్నాయని 2021-22లో సామాజికవేత్తలు పర్యావరణ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించగా జాయింట్ సర్వే చేపట్టాలని కోర్టు ఆదేశించింది. అప్పటి జాయింట్ కలెక్టర్, ఇరిగేషన్ ఈఈ సంయుక్తంగా సర్వే చేసి కాలువల వెడల్పును 9.8 మీటర్ల వెడల్పుతో ఉండాలని నివేదిక అందించారు. అంతేగాకుండా కాలువకు రెండు వైపులా బఫర్ జోన్ 2 మీటర్ల వెడల్పు ఉండాలని నిర్ధారించారు. దీంతో కాలువ పరిమితి 13.8 మీటర్లు ఉండాలి. కాగా బంధం కొమ్ము చెరువు కింది భాగంలో సర్వే నంబర్ 465, 467 నుండి 470 వరకు, 474 నుండి 477 వరకు, 532, 535, 536 లలో అవంతిక ప్రైడ్ వాల్స్ పేరుతో నిర్మాణాలను చేపట్టింది. అయితే ఈ ప్రాజెక్టు మధ్య నుండి వరద కాల్వ వెళ్తోంది. దీంతో అవంతిక ప్రైడ్ వాల్స్ సంస్థ ఆ సహజ సిద్ధ వరద కాల్వను అక్రమంగా మళ్లించి తమ ప్రాజెక్టుకు అనుకూలంగా మార్చి వేసింది. రెండు పెద్ద సర్‌ప్లస్ ఛానల్స్ కాల్వలను చెరబట్టి ఓ చిన్న కాల్వగా మార్చినట్లు ఆధారాలు స్పష్టమవుతున్నాయి.


### జీవోను తుంగలో తొక్కిన ఇరిగేషన్ అధికారులు...

సహజ వనరులైన కాల్వల పరిధిలో నిర్మాణాలు చేపట్టాలంటే ముందుగా ఇరిగేషన్ శాఖ నుండి ఎన్‌వోసీ తీసుకోవాలి. ఇక్కడే ఇరిగేషన్ అధికారులు మాయాజాలం సృష్టించారు. ఎన్‌వోసీ మంజూరు చేయాలంటే జీవో 168 ప్రకారం జాయింట్ కలెక్టర్, ఇరిగేషన్ ఈఈ సంయుక్తంగా సర్వే చేసి ఎన్‌వోసీని జారీ చేయాలి. గతంలో వరద కాలువలపై ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాల మేరకు అప్పటి జాయింట్ కలెక్టర్, ఇరిగేషన్ ఈఈ సంయుక్తంగా రిపోర్టును అందించారు. కానీ అవంతిక ప్రైడ్ వాల్స్ మాయాజాలంలో ఇరిగేషన్ అధికారులు ఒకడుగు ముందుకేసి కిందిస్థాయిలో ఇరిగేషన్ డీఈ, తహసీల్దార్ నేతృత్వంలో కమిటీ వేసి ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా సర్వే చేపట్టి రికార్డుల్లో వారికి నచ్చిన విధంగా వరద కాలువల పరిమితి కుదించారు. అప్పటి జాయింట్ కలెక్ట ర్ సర్వేలో పేర్కొన్న 13.8 మీటర్ల వెడల్పు కాలువను కేవలం 3.5 మీటర్ల వెడల్పు ఉన్నట్లుగా తప్పుడు నివేదికను తయారు చేశారు.

### విజిలెన్స్ ఎస్పీకి తప్పుడు నివేదిక

ఇరిగేషన్ అధికారుల మాయాజాలం, తప్పుడు ఎన్‌వోసీపై విజిలెన్స్ శాఖకు ఫిర్యాదులు చేయడంతో విజిలెన్స్ ఎస్పీ విచారణ చేపట్టారు. దీంతో విజిలెన్స్ ఎస్పీ ఇరిగేషన్ ఈఈకి లేఖ రాయడంతో స్పందించిన ఈఈ వరద కాలువ ప్రస్తుతం కనిపించడం లేదని, తమ శాఖ అధికారులు ఇచ్చిన నివేదికనే సరియైందని సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఎన్‌వోసీ జారీ, కాలువ పరిధి కుదింపు ఏ పారామీటర్ ఆధారంగా ఇచ్చారో పేర్కొనలేదు. అసలు నిజానిజాలు చెప్పకుండా కిందిస్థాయి ఇరిగేషన్ అధికారులు చేపట్టిన సర్వే రిపోర్టు సరియైందని చెప్పడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం చేసుకోవచ్చు. విజిలెన్స్ ఎస్పీని తప్పుదోవ పట్టించడమే కాకుండా అప్పటి జాయింట్ కలెక్టర్ ఇచ్చిన నివేదికను తుంగలో తొక్కడంలో ఇరిగేషన్ అధికారులు విజయం సాధించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవంతిక సంస్థకు అనుకూలంగా ఎన్‌వోసీని జారీ చేయడాన్ని సమర్థించడం వెనుక ఇరిగేషన్ శాఖ స్కాం కుట్ర దాగుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం విజిలెన్స్ శాఖ వద్ద ఇందుకు సంబంధించిన ఫైల్ పెండింగ్‌లో ఉందని చెబుతున్నారు.





GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From:-
Sri. B. Bheem, B.E.,
Executive Engineer, I&CADD,
Irrigation Division No.1, Sangareddy.

To:-
Superintendent of Police,
Regional Vigilance & Enforcement Officer,
Ramachandrapuram Unit

Lr.No.EE/ID.No.1/SRD/DB/DEE (T)/AEE1/ 785 Dated:27.03.2025.

Sir,

Sub: I & CAD Dept., - Irrigation Division No.1, Sangareddy-V & E Dept. - RV & EO, Ramachandrapuram- Request to clarify on Joint Inspection Report - M/s. Avanthika Pride Walls - Unauthorized issuance of NOC - Clarification Sought - submission of replies- Reg.

Ref: 1. G.O. Ms. No. 504, Gen. Admn. (V&E-A) Dept., Dt: 25.11.1997.
2. V&E Dept Lr.No. VE2/430/RV&EO-RCP/Tahsildar/2024, Dt: 25-10-2024.
3. T.O Endt.No.EE/ID.NO.1/DB/SRD/DEE (T)/AEE-1/2893, Dt: 28.10.2024.
4. DEE/PTC, Lr.No.DEE/ISD.No.5/PTC/368, Dt: 09.12.2024.
5. T.O Lr.No.EE/ID.NO.1/SRD/DB/DEE (T)/AEE-1/3346, Dt: 10.02.2025.
6. Joint inspection on dated 25.03.2025.

In continuation to this office letter vide ref. 5th cited above, I am herewith submitting certain information called for based on the discussions made during joint inspection on dated 25.03.2025 as follows:-

1. The village maps are exhibited with surplus channels only but not the field channels. But, the joint inspection team stated that, two channels depicted on the village map are field channels only not surplus channels.
   - The channels out letting from the tank can be identified based on the type of the existing structure on the bund and location of the structure along the bund. If the channel is canal or field channel, there would be sluice on the bund with shuttering arrangement to enable operation of the canal. Further if the channel is surplus channel, there would be free over fall weir so that water will surplus after reaching full tank level (FTL). In case pipes are laid in the bund for surplus channel, no shuttering arrangements will be made to enable free flow to dispose Maximum Flood Discharge. Further, weirs are placed on either flanks and irrigation canals/field channels are between weirs so that the flood water through weir will not interfere with the canal/ field channel flow. The Joint inspection team identified the channels at field accordingly and reported, irrespective of depiction in village map or Toposheet. However, the line boundaries depicted in the village map is not surplus channel whereas one boundary is village survey number boundary and another boundary is a field channel. Further, the downstream area is completely urbanized and no ayacut is

Yours Faithfully,
Executive Engineer,
Irrigation Division No.1,
Sangareddy.

సంగారెడ్డి ఈఈ ఇచ్చిన రిపోర్టు

# పాస్పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

■ డా. కూన వేణు రాష్ట్ర యువజన సంఘాల నాయకులు



సంగారెడ్డి ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్) : సంగారెడ్డి జిల్లాకు పాస్పోర్ట్ కార్యాలయం లేకపోవడం చాలా బాధాకరమైన విషయం, సంగారెడ్డి లోని ఒక ఐఐటీ ఉంది. రెండు మెడికల్ కళాశాలలు, ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలు, సంగారెడ్డి జిల్లా పూర్తిగా ఎడ్యుకేషన్ హబ్ గా మారింది. ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు విదేశాలకు వెళ్లాలన్న, అక్కడ డిగ్రీలు చేయాలన్నా, ఉద్యోగాలు చేయాలన్న నేటి కాలంలో ఆధార్ కార్డు ప్రతి ఒక్కరికి ఎలా ముఖ్యమో ఉన్నత చదువులు చదివి ఇతర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి పాస్పోర్ట్ తప్పనిసరి గా ఉండాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో పాస్పోర్ట్ కార్యాలయం ఉంది, మెదక్ జిల్లా కేంద్రంలో పాస్పోర్ట్ కార్యాలయం ఉంది. అన్ని జిల్లా కేంద్రాలలో పాస్పోర్ట్ కార్యాలయాలు కార్యాలపాలు కొనసాగిస్తున్నవి, అన్ని జిల్లాలలో పాస్పోర్ట్ కార్యాలయాలు ఉండి సంగారెడ్డి జిల్లాలో పాస్పోర్ట్ కార్యాలయం లేకపోవడం ఆలోచించదగ్గ విషయం అని, ఈ అంశంపై విద్యార్థులు ఉద్యోగులు స్పందించి డిసెంబర్ లోపల సంగారెడ్డిలో పాస్పోర్ట్ కార్యాలయం ఏర్పాటు అయ్యేంతవరకు కలసికట్టుగా పోరాటం చేసి పాస్పోర్ట్ కార్యాలయాన్ని సాధించుకోవాలని యువజన సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ కూన వేణు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పాస్పోర్టు కార్యాలయం ఏర్పాటు అయ్యేంతవరకు అవసరమైతే ప్రజలతో కలిసి పోరాటం చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలని జిల్లా ప్రజలకు తెలియజేశారు.

# ఉచితంగా కంది, మినుము విత్తనాలు

■ మండల వ్యవసాయ అధికారి రాజేష్



అల్లాదుర్గం. జులై 10 (సిరి న్యూస్) రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా ఉచితంగా మినుము, కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. మండల కేంద్రమైన అల్లాదుర్గం రైతు వేదికలలో గురువారం రైతులకు ఉచితంగా విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించేందుకు అన్నదాత జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా పప్పు దినుసులు సాగు దిగుబడి పెంచేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా అన్నదాతలకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పంట మార్పిడితో మంచి దిగుబడి వస్తుందని పప్పు దినుసుల మంచి ధరలు అందుబాటులో ఉంటాయని, యూరియా వాడకం తగ్గుతుందని ఈ పంటలపై రైతుల దృష్టి సాధించాలని సూచించారు. మండల రైతులు అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు , నవీన్. అమృత్. రాజు. రైతులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లతో అవస్థలు పడుతున్నాం

■ పబ్బ శ్రీనివాస్ గుప్తా, వ్యాపారవేత్త

చేగుంట, సిరి న్యూస్ : మండలం పరిధిలోని కర్ణంపల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి చిన్న శివనూర్, పెద్ద శివనూర్, చందాయ్ పేట్ వరకు రోడ్డు ప్రయాణం భయంకరంగా ఉంటుందని, రోడ్డు మొత్తం గుంతలుగా మారి, కంకర తేలి, అస్తవ్యస్తంగా మారింది, పెద్ద శీను నుండి చందాయి పేట్ ,వెళ్లే రహదారి వెంట కేజీ విల్ తో ట్రాక్టర్స్ పోవడం వల్ల అస్తవ్యస్తంగా మారింది, చిన్నపాటి వర్షం పడితే రాత్రి వేళలో ఈ దారిలో ప్రయాణించడం అంటే సాహసం చేయడమే అని చెప్పాలి, ఎన్నికల అప్పుడు ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చిన నేతలు, పదేళ్లుగా రోడ్డు బాగు చేసే పరిస్థితి లేదు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.



# దాతల సహకారంతో నోటు పుస్తకాల పంపిణీ

చిన్నశంకరంపేట, జులై 10 (సిరి న్యూస్) : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో మండలపరిధిలో శంకరంపేట, ధరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థినీ, విద్యార్థులకు, దాత జి.స్వప్న అసిస్టెంట్ ఇంజనీర్ విద్యాశాఖ సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి 7నోటుపుస్తకాలు చొప్పున అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ట్రస్టు ద్వారా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కూల్ ప్రారంభంలోనే నోటు పుస్తకాల పంపిణీతో పాటు, వార్షిక పరీక్ష చెల్లింపు, ఎగ్జామ్ కిట్లను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు రమేష్ చౌదరి, నరేష్ కుమార్, నివాస్,రఘు,జ్యోతి సుభద్ర పాల్గొన్నారు.

# ఆర్టీసీ సౌజన్యంతో వరంగల్ విహారయాత్ర



రాయికోడ్, జులై 10 (సిరి న్యూస్) : రాయికోడ్ మండలంలోని ఇందూర్, బొగులంపల్లి గ్రామాల ప్రజలు ఆర్టీసీ సౌజన్యంతో విలేజ్ బస్ ఆఫీసర్, కండక్టర్ కృష్ణకాంత్, కాండక్టర్లు అనిల్ కుమార్, సుజాతల సహకారంతో జహీరాబాద్ డిపో నుండి ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యంతో వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని కరుణాపురం, వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట ను విహార యాత్ర లో భాగంగా సందర్శించారు. ఆర్టీసీ జహీరాబాద్ డిపో మేనేజర్ టి.స్వామి, అసిస్టెంట్ డిపో మేనేజర్ ప్రవీణ్ లు పాల్గొని బస్సు యాత్రను ప్రారంభించారు. యాత్రికులు క్షేమంగా వెళ్లి రావాలని కోరుతూ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ కల్పించిన విహార యాత్ర సేవకు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్ నర్సింలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




# మహిళ స్వయం ఉపాధికి సాయం

■ కీ.శే. మాంకాల బిక్షపతి జ్ఞాపకార్థం కుట్టు మిషన్ అందజేత

సిద్దిపేట టౌన్,జూలై 10 (సిరి న్యూస్) : మంకాల బిక్షపతి 72వ జయంతి పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం..మహిళకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ ను వారి కుమారులు అందజేశారు. ఈ సందర్భముగా కుమారులు శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం అధ్యక్షులు, శ్రీ సంతోషిమాత దేవాలయము మాజీ చైర్మెన్ డా. మాంకాల నవీన్ కుమార్ మాట్లాడుతూ మా ఇంటి పెద్ద మా నాన్న గత 11 మాసాల క్రితం కాలం చేసారని,అతని పేరుతో కొంత మందికి స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యముతో మా నాన్న జ్ఞాపకార్థం భార్య బాలమణి కొడుకులు కోడళ్ళు నవీన్ కుమార్,నాగరాణి, సంతోష్ కుమార్, సుప్రియ, మణికంఠ ,సౌమ్య,మనుమలు, మనుమరాల్లు కుటుంబ సమేతముగా సంకల్పం చేసుకొని మానవ సేవయే మాధవ సేవ అని..రాబోయే రోజుల్లో కూడా శాశ్వత అవసరాలకు ఉపయోగపడే కార్యక్రమాలకు తండ్రి పేరున తమ కుటుంబం వంతుగా సహకారం అందిస్తామని తెలియజేశారు.

# వాట్సాప్ గ్రూపుల్లో ఫ్రాడ్ ఏపీకే ఫైల్స్

- అపరిచిత నంబర్స్ నుంచి లింకులు, ఏపీకే ఫైల్స్ రివార్డ్స్ పేరుతో మెసేజ్లు
- ఆ లింకులు ఓపెన్ చేస్తే మీ ఫోన్ హ్యాక్ అయినట్టే!



దౌల్తాబాద్,జూలై 10(సిరి న్యూస్): ఆన్ లైన్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొత్త కొత్త పద్ధతుల్లో వల విసురుతున్నారని ఎస్సై గంగధర అరుణ్ కుమార్ అన్నారు.తాజాగా పలు వాట్సాప్ గ్రూపులలో రివార్డ్స్ పేరుతో అపరిచిత మెసేజ్ లతో కూడిన లింకులు,ఏపీకే పిడిఎఫ్ ఫైల్ వస్తున్నాయని వాట్సాప్ గ్రూప్ సభ్యులు అపరిచిత మెసేజ్ లకు సంబంధించిన లింక్లు ఓపెన్ చేయడం వల్ల ఫోన్లు హ్యాక్ అవుతాయన్నారు. ఇటువంటి మెసేజ్లు ఎవరూ కూడా ఓపెన్ చేయవద్దని ఒకవేళ ఓపెన్ చేస్తే ఫోన్ లు కూడా హ్యాక్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఫోన్ లో ఉన్న డాటా మొత్తం హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలియని యాప్ మెసేజ్ లింకులపై టచ్ చేయరాదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

# జహీరాబాద్ డిపోలో రేపు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం

జహీరాబాద్ జూలై 10 (సిరి న్యూస్) : జహీరాబాద్ ఆర్టిసి డిపో పరిధిలో తేదీ:11.07.2025( శుక్రవారం) నాడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్రీ టి స్వామి గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీకి సంబంధించిన సందేహాలు, సలహాలు, సూచనల కోసం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.9959226269 నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు.





# డబుల్ ఇల్లు కలేనా?

- మండలానికి 508 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు
- 225 డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తి లబ్ధిదారులకు అందించింది 80 ఇళ్లు మాత్రమే
- మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

**దౌల్తాబాద్, జులై 10 (సిరి న్యూస్) :** పేదల సొంతింటి కల నెరవేరుస్తామంటూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పథకం అశావాహుల కళ్లకు కన్నీళ్లు తెప్పిస్తోంది. ఒకవైపు పూర్తయిన ఇండ్లు నిరుపయోగంగా ఉండగా మరో వైపు అర్ధాంతరంగా నిల్చిన మరిన్ని ఇళ్లు పశువుల పాకల మారుతున్నాయి. మండలానికి 508 డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేసి నిర్మాణం కొరకు పనులను కాంట్రాక్టులకు అప్పగించారు. 337 ఇలా పనులు ప్రారంభమవగా 225 ఇండ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి.80 ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు కాగా మిగిలిన 145 ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాల్సి ఉంది.171 ఇళ్ల నిర్మాణ పనులు ప్రా రంభమే కాలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీసం, తాగునీరు, విద్యుత, డ్రైనేజీ తదితర ఎలాంటి మౌలికవసతులు కల్పించకుండానే ఎన్నికల ముందు హడావుడిగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను పంపి ణీ చేశారు.అనంతరం కొలుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చర్యలు చేపడుతుంది తప్ప గతంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పట్టించుకోకపోవడంతో గతంలో మంజూరు చేసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ నిర్మాణాలు అర్ధాంతరంగానే ఆగిపోయాయి ఫలితంగా ప్రజాధనం వృధా అవ్వడంతో పాటు లబ్ధిదారులకు శాపంగా మారింది. సొంతింటి కల నెరవేరని పరిస్థితి ఆ లబ్ధిదారులది. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సముదాయం పనులు పలు కారణాలతో అర్ధాంతరంగా నిలిచాయి. ఫలితంగా ఇళ్ల సము దాయం కాస్తా నేడు పశువుల పాకగా రూపాంతరం చెందింది. పనులను సకాలంలో పూర్తిచేసి, అప్పగిస్తే పేద కుటుంబాలకు నీడనివ్వాల్సిన డబుల్బెడ్రూమ్ ఇళ్లు ప్రభుత్వ నిర్లక్ష్యంతో పశువులకు అవాసాలుగా మారా యని డబుల్ బెడ్రూం ఇళ్ల అశావాహులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిరుపయోగంగా ఉండటానికి ప్రభుత్వం, అధికారులు చూపుతున్న అలసత్వమే కారణమని పలువురు అంటున్నారు.



# చెట్లు నరికారు.. చెత్తను మరిచారు

**సిద్దిపేట టౌన్,జూలై 10 (సిరి న్యూస్)** ఇటీవల పట్టణంలో చెట్ల నరికివేత కార్యక్రమంలో భాగంగా చెట్లను నరికిన తర్వాత..చెత్తను తీయడంలో మున్సిపల్ సిబ్బంది అలసత్వం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణం కేంద్రంలోని హైదరాబా దు రోడ్డు ఫుట్ పాత్ పై,వరంగల్ రోడ్ హైవేలో ఏపుగా పెరిగిన చెట్లను నరికిన తర్వాత..చెత్తను తీసుకుపోవడంలో మున్సిపల్ సిబ్బంది,అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని.. ఇదే అదునుగా భావిస్తూ స్థానికులు చెత్తను, సమీప టీ స్టాల్ లోని పాల ప్యాకెట్లను పడవేస్తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.





# మహిళలకు రక్షణ కవచంగా షీ టీం

- మహిళల రక్షణకు పూర్తి భరోసా కల్పించాలి
- పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్) :** మహిళలకు, బాలికలకు రక్షణ కవచంగా షీ టీంలు పనిచేయాలని, వారికి పూర్తి భరోసా కల్పించాలని పోలీస్ కమిషనర్ అనురాధ కోరారు. షీటీమ్, భరోసా సిబ్బందితో మహిళల,పిల్లల రక్షణ,తీసుకుంటున్న చర్యల గురించి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అనురాధ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ షీటీమ్, భరోసా, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని, షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు,పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. సంబంధిత ఏసీపీలు వారానికి ఒక రోజు షీ టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మానిటర్ చేయాలని,స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి,వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకోవాలని, ఉపాధ్యాయులు,పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని కోరారు. మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలన్నారు. స్కూల్ లలో,కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో, పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలని,వాట్సాప్, ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లి దండ్రులు బాధ్యత వహించాలని కోరారు. ముఖ్యంగా దేవాలయాలు, కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్ల, కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణకు కార్డెన్ సెర్చ్



- తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్

**మనోహరాబాద్, జులై 10 (సిరి న్యూస్)** : నేరాల నిర్మూలన, శాంతి పద్ధతుల పరిరక్షణ కోసం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించామని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ముగ్గురు సీఐలు, 15 మంది ఎస్ఐలు, 120 మంది పోలీసుల తో పాటు తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్, సిఐ రంగాకృష్ణ, స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్ నా ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఇంటింటికి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో కొత్త వ్యక్తుల కదలికలను పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 280 వాహనాల చలాన్లకు 87,895 వేల రూపాయను చాలాన్ రూపం లో కట్టించామన్నారు. గ్రామంలోని పలు కాలనీలలో ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించి సుమారు 300 ఇళ్లను సోదాలు చేశామన్నారు. ఈ తనిఖీల్లో అక్రమ మద్యం 249 లిక్కర్ బాటిళ్లు 23 బీరు బాటిళ్లు పట్టుకుని కేసులు నమోదు చేశామన్నారు. సరైన పత్రాలు మరియు నెంబర్ ప్లేట్ సరిగా లేని ఒక కారు, ఒక ఆటో, 80 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకొని సీజ్ చేశామన్నారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాలు, గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా,గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడ కూడదన్నారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్న పిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలని తెలిపారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనీలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు.

# వ్యవసాయ రంగాన్ని ప్రైవేట్ పరం చేయొద్దు

- రైతు సంఘం నాయకులు




**చేగుంట, జులై 10 (సిరి న్యూస్)** : వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తే ఊరుకోనేది లేదని, ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని,ప్రైవేట్ రంగానికి కట్టబెడుతున్నదని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గాంధీ చౌరస్తా నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు, ముందుగా వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సవాళ్లు -పరిష్కారాలు, అనే అంశంపై సెమినార్ పై తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కాశబోయిన భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలుతో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,లాంటివి రైతులకు తక్కువ ధరకు వస్తాయని, , రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని, తక్కువ వడ్డీకి రుణాలు లభిస్తాయని, మద్దతు ధర లభిస్తుందని ప్రచారం చేశారు,ఇప్పుడు ప్రభుత్వం వ్యవసాయ రంగన్ని, ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని,ప్రైవేట్ రంగానికి ప్రోత్సహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాధవీలత, కళ్యాణి, . తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, మండల కార్యదర్శి అయిత దివాకర్, మండల ఉపాధ్యక్షులు బిస్కి సాయి కుమార్, నగర అధ్యక్షుడు సిరిగోజి రమేష్, బిస్కి స్వామి, అంకం బాలరాజు, మొట్ట అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గురుపీఠంలో ప్రత్యేక పూజలు

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి
- భక్తులకు అన్నదానం నిర్వహించిన రమణ గౌడ్ దంపతులు



**శివంపేట్, జులై 10 (సిరి న్యూస్)** : గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని గూడూరు గురు పీఠంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి, సాయి బాబా ఆలయాల్లో ప్రముఖ్య వేద పండితులు వామన్ శర్మ సమక్షంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రత్యేక పూజలు, హోమం, సాయిబాబా కీర్తనలతో పాటు మధ్యాహ్న హారతి లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, నాయకులు పబ్బ రమేష్ గుప్తా, మాజీ మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ , గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ రాజ్యం బిక్షపతి , కొడకంచి శ్రీనివాస్ గౌడ్ , జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్, శివ్వంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రాజశేఖర్ గౌడ్, నాగేశ్వర్ రావు, , కొత్తపేట యాద గౌడ్, లక్ష్మీ నరసయ్య, భాస్కర్ , పైనం సందీప్ రాజశేఖర్ గౌడ్ , ఆంజనేయులు , ముద్ద గళ్ళ రాజు , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వెలగని వీధిలైట్లు !



**వెల్దుర్తి, జులై 10 (సిరి న్యూస్)** : మండల కేంద్రం వెల్దుర్తిలోని ప్రధాన బజార్ అగు అంబేద్కర్ చౌరస్తాలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు గత కొద్ది రోజులుగా వెలుగక వ్యాపారస్తులు అలాగే గ్రామ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ వీటిని పట్టించుకునే నాథుడు కరువయ్యారు. వీధిలైట్లు వెలుగకా అంధకారంలోనే ప్రధాన బజార్ గుండా వాహనాలు అలాగే గ్రామస్తులు కూడా నడుస్తున్నారు. ఈ మధ్య కాలంలోనే ఇదే చౌరస్తా వద్ద ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో, దొంగతనానికి కూడా దొంగలు ప్రయత్నించడం జరిగిందని, అక్కడ వీధి దీపాలు వెలగటం వలన రాత్రి సమయంలో ఎవరొచ్చినా ఎటువంటి అపాయం ఉండదని, వ్యాపారస్తులు వాపోతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ఫలితం లేదని గ్రామస్తులు, అలాగే వ్యాపారవేత్తలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చీకటి పడితే విషపు పురుగులు వస్తాయేమోనని భయం తో బిక్కు,బిక్కు మంటూ గడుపుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు, వ్యాపార వేత్తలు, కోరుతున్నారు.

# కర్ణాటక చిన్నారికి మంత్రి దామోదర చేయూత

- నిమ్స్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించిన మంత్రి
- సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాప కుటుంబం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్) :** తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారికి మంత్రి దామోదర చేయూతనందించారు. నిమ్స్‌లో ఆ పాపకు ఉచితంగా ఆపరేషన్ చేయించి ఔదార్యాన్ని చాటుకున్నారు. కర్ణాటకకు చెందిన చంద్రకాంత్ దంపతులు హైదరాబాద్‌లోని మలక్‌పేట్ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడే ఓ హోటల్‌లో పని చేసుకుంటున్నారు. చంద్రకాంత్ దంపతుల 8 ఏండ్ల పాప ఐశ్వర్య తరచూ అనారోగ్యం బారిన పడుతుండడంతో, ఆమెను స్థానికంగా ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చూపించారు. పాపకు గుండె జబ్బు ఉన్నదని, ఆపరేషన్ చేయకపోతే పాప ప్రాణాలకు ప్రమాదం అని అక్కడి డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ కోసం కనీసం 5 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో చంద్రకాంత్ దంపతులు కుంగిపోయారు. కర్ణాటకకు చెందిన కుటుంబం కావడంతో వారికి ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు లేవు. ఆధార్ కార్డు కూడా కర్ణాటకకు చెందినవే ఉన్నాయి. ఈనేపథ్యంలో బాధిత కుటుంబ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి, పాప కండీషన్ గురించి తెలియజేసింది.దీంతో చలించిన మంత్రి, పాపను నిమ్స్‌లో అడ్మిట్ చేయించారు. వెంటనే ఆమెకు అవసరమైన ఆపరేషన్ చేయాలని, పూర్తి చికిత్స ఉచితంగా అందించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పాప ఆపరేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ నెల 4వ తేదీన గుండె వైద్య నిపుణులు గోపాల్, ప్రవీణ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం పాపకు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. పాప పూర్తిగా కోలుకోవడంతో పాపను డిశ్చార్జ్ చేశారు. చంద్రకాంత్ దంపతులు పాపతో వచ్చి గురువారం సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర రాజనర్సింహని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాప ప్రాణాలు కాపాడిన దేవుడంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారికి భరోసానిచ్చిన మంత్రి, పాపను అప్యాయంగా పలకరించారు. ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం (సిరి న్యూస్) :** నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూ. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, 41 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, 11 లక్షల రూపాయలతో పుట్టుగూడలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని కాలనీలలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం ఇక్రిసాట్ చౌరస్తాలో

# బీఆర్ అంబేద్కర్ విగ్రహం

- పటాన్‌చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరువు, జూలై 10 (సిరి న్యూస్):** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ఆనుకొని డైమండ్ పాయింట్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రహదారి విస్తరణలో భాగంగా ఇక్రిసాట్ రైల్వే ఫెన్సింగ్ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, జాతీయ రహదారి సంస్థ అధికారులతో కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని డైమండ్ పాయింట్ హోటల్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మరొక చోటుకు తరలించాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ఆయా దళిత సంఘాల ప్రతినిధులతో చర్చించిన అనంతరం విగ్రహ ఏర్పాటునకు తుది నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డిఈ రామకృష్ణ, సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, దళిత సంఘాల ప్రతినిధులు రుద్రారం శంకర్, కావలి శ్రీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసిన అమీన్‌పూర్ పెద్దచెరువు బాధితులు



**అమీన్ పూర్ జులై 10 (సిరి న్యూస్):** ఆమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ ఆధ్వర్యంలో 40 మంది సభ్యులు కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి చెరువులో మునుగుతున్న 5000 కుటుంబాల ఆస్తుల పరిరక్షణ కొరకు విన్నవించుకున్నారు, విన్నపం విన్న కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ 2005 సంవత్సరంలో ఏరోప్లేన్ ద్వారా చిత్రీకరించిన చిత్రాలు, సాటిలైట్ రికార్డ్స్ ఆధారంగా నిర్ణయం తీసుకొని టెక్నికల్ గ ఏ విధమైన ఇబ్బందులు లేకుండా న్యాయపరమైన చిక్కులు లేకుండా గ్రౌండ్ లెవెల్ లో మీకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేసిన జేఏసీ సభ్యులు. ఈకార్యక్రమంలో జేఏసీ సభ్యులు చిరునామ సత్యనారాయణ, సంజయ్ కుమార్, సత్యమూర్తి, పూర్ణచంద్రరావు, టీవీరావు, పీర్ మొహమ్మద్, రమేష్, పీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన

# సాయిబాబా ఆలయాలు



**సదాశివపేట, జూలై 10 (సిరి న్యూస్) :** గురుపౌర్ణమి సందర్భంగా సదాశివపేటలోని సాయిబాబా మందిరంలో ఉదయాన్నే సాయిబాబా విగ్రహానికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం హారతి ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న హారతిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సదాశివపేట మండలంలోని రేండ్లపల్లి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహన్నప్రసాదం వితరణ చేశారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు

- కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్
- లబ్ధిదారులతో అధికారుల ముఖాముఖి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్ రూమ్ పథకాలలో పక్క ఇల్లు నిర్మించి ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ లతో కలిసి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులతో జరిగిన ముఖాముఖి సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన రెండు పడక గదుల ఇండ్లను ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్ కలెక్టర్ ప్రావిణ్య, జిహెచ్ఎంసి కమిషనర్లు పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గల వసతులను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు మెరుగైన వసతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు, బ్యాంక్ సౌకర్యాలు, పోస్ట్ ఆఫీస్ ప్రైమరీ ఇంటర్ సెంటర్ అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వ పాఠశాలు , ఇతర సౌకర్యాలు , వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు మెరుగైన రవాణా వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2 బీహెచ్ కె కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు బస్సు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. లబ్ధిదారులు తమ వాటాగా పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయాలని సూచించారు. తమ ఇండ్ల ఆవరణలో పచ్చని చెట్లు మొక్కలు నాటడం వల్ల ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని ఆ దిశగా లబ్ధిదారులకు కృషి చేయాలని అన్నారు. అనంతరం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో మహిళా సాధికారతలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను అధికారులు పరిశీలించారు స్వశక్తితో క్యాంటీన్ నడిపిస్తున్న మహిళలను అభినందించారు. మహిళాసాధికారత ,మహిళలఆర్థిక స్వాలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా వివిధ వ్యాపారాలలో రాణించడానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ ఏం .చైతన్య కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీదేవి, సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్, గృహనిర్మాణ శాఖ అధికారులు మున్సిప ల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# శివాలయం గుడి నిర్మాణానికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం (సిరి న్యూస్) :** జిన్నారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న జీవన జ్యోతి జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెర శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేలా దేవాలయాలు నిర్మించడం సంతోషకరమన్నారు. జీవన జ్యోతి జ్యోతిర్లింగం క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. దేవాలయం నిర్మాణ అంశంలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులచే ఇప్పటివరకు 200 పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ నిర్మించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో పరమతసహనం పొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుంచల ప్రభాకర్ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజ దినోత్సవం

- నిత్య యోగానే ఆరోగ్య సూత్రం
- యోగ గురువు నారాయణరెడ్డి

**జహీరాబాద్ జూలై 10 (సిరి న్యూస్) :** జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శ నగర్‌లో ఆదర్శ యోగ సమితి ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాందేవ్ బాబా చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అదేవిధంగా యోగ గురువు నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యోగ గురు మాట్లాడుతూ.. గురుపౌర్ణమి విశిష్టతను, రాందేవ్ బాబా విశ్వవ్యాప్తం చేస్తున్న యోగ సూత్రాలను వివరించారు. నిత్య యోగానే ఆరోగ్య సూత్రమని అన్నారు. అనునిత్యం యోగా, ధ్యానంతో శారీరక , మానసిక ప్రశాంత జీవితాన్ని పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా యోగ సహాయకులు మల్లికార్జున్ సన్మానించి గురువులు, భరత మాతలను కీర్తిస్తూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో యోగ అభ్యాసకులు కాలనీవాసులు వెంకట్ రెడ్డి, సుభాష్‌రావు, ప్రభాకర్ , శివరాజ్, మల్లికార్జున్ రెడ్డి, నరసింహారెడ్డి, నింగన్న, సతీష్, గురు , సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# గురుపౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**పటాన్ చెరువు జులై 10 (సిరిన్యూస్) :** పటాన్ చెరువు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ లోని సాయిబాబా దేవాలయంలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో చండీ హోమం



**గుమ్మడిదల జూలై 10 (సిరి న్యూస్) :** బొంతపల్లి శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో చండీ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజున ఆలయంలో అర్చకుల నేతృత్వంలో చండీ హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన మూడు చింతల నరేందర్ రెడ్డి దంపతులు చండీ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, ఆలయ సిబ్బంది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా శోభాయాత్ర

- దత్త యజ్ఞం, పూర్ణాహుతి
- పూజలకు హాజరైన కేంద్ర మాజీమంత్రి
- తెలంగాణగాయని గంగా

**ఝరాసంగం జులై 10 (సిరి న్యూస్) :** ప్రకృతికి ప్రశాంతతకు నెలవైన బర్దిపూర్ శ్రీ గురుపౌని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం కేంద్ర మాజీ మంత్రి భగవత్ ఖూభ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు మాతృశ్రీ అనసూయ మాత, శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ డాక్టర్. సిద్దేశ్వరానంద గిరి, రథోత్సవం భక్తుల జన సందోహం మధ్య రమణీయంగా, కన్నుల పండుగగా కొనసాగింది. బర్దిపూర్ మాడవీధుల్లో మంగళ వాయిద్యాల మధ్య, భక్తుల కోలాటాలు, భజన సంకీర్తనలు, నృత్యాలతో, ఆనందోత్సాహాల మధ్య అద్భుతంగా రథోత్సవం జరిగింది. అనంతరం దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, విశ్వ మానవ ధర్మ ప్రచారం సభ్యులు శేరి నార్సింగ్ రావు, ప్రముఖ తెలంగాణ జానపద గాయకురాలు రేలారే గంగా భక్తుల జన సందోహం మధ్య పీఠాధిపతులకు తులాభారం, పాదపూజ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం వైదిక పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో పాటు వైదిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, భక్తులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఉత్సవ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# రైతుల భూములను పరిశ్రమల పేరుతో లాక్కోవడం దారుణం



- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్) :** సంగారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్యను గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలిశారు. బిఆర్ఎస్ శ్రేణులతో కలసి కలెక్టర్ కు సమస్యలపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన లెటర్ ప్యాడ్ తో ఉన్న వినతి పత్రం అందజేశారు. కొండాపూర్ మండలం మందాపూర్, మునిదేవునిపల్లి గ్రామాలలో పరిశ్రమల పేరుతో రైతులు సాగు చేస్తున్న భూములను ప్రభుత్వం గుంజుకోవాలని చూస్తుందని రైతుల నుంచి భూములను లాక్కుంటే రైతులు రోడ్డున పడుతారాని అన్నదాతల బతుకులు చిన్నాభిన్నం చేసేలా ప్రభుత్వం ప్రతిపాదనలు ఉంచడం సరి కాదన్నారు. మునిదేవుని పల్లి గ్రామంలోని (92) (112) (154) సర్వే నెంబర్ లలో 293 ఎకరాల భూమి ... మందాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 22లో 321 ఎకరాల భూమి మొత్తం 614 ఎకరాలు దళితులు ,బీసీల భూములను పరిశ్రమల పేరుతో లాక్కోవడం సరికాదు. అలియాబాద్, తోగర్ పల్లి గ్రామాలలో శివారులో 43 ఎకరాలు, రైతులకు సమాచారం ఇవ్వకుండా ముందస్తు పొజిషన్ తీసుకున్నారు. అక్కడి భూమి విలువ రూ.రెండున్నర కోట్లు చొప్పున ఉంది. రైతులకు పరిహారం నిరారణ చేయలేదు. సాగుకు అనుకూలంగా లేనీ భూమిని చూసుకొని కేటాయించుకోవాలి సూచించారు. రైతులు ప్రస్తుతం ఎక్కడి భూమిలో వర్షాధారణ పంటలు వేస్తుండగా, మరి కొందరు బోర్లు వేసుకొని కూరగాయలు, పండ్లు తోటలు సాగు చేస్తున్నారని గుర్తు చేశారు. ఏ పరిశ్రమ కోసం ప్రభుత్వం భూములు తీసుకుంటుంది. ఎలాంటి సమాచారం లేకుండా రైతుల సాగు భూమిని ప్రభుత్వం గుంజుకుంది. భూమి తీసుకున్న వారికి 6 వందల గజాలు స్థలం ఇవ్వాలి ఆది ఎక్కడ ప్రస్తావన లేదు. దళితుల, బీసీల భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నారు. పరిశ్రమ పేరుతో లాక్కుంటే రైతులు రోడ్డున పడుతారు. అమాయక రైతులను మోసం చేస్తూ రైతుల పొట్ట కొడుతూ రైతుల భూములపై పరిశ్రమల పేరుతో ప్రభుత్వం తీసుకోవాలని చేస్తున్నది. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. సంగారెడ్డి ,సదాశివపేట పట్టణాలలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ పనులు పూర్తి స్థాయిలో త్వరగా పూర్తి చేయాలని కోరారు. టియుఎఫ్ ఐడి సి, ఎంఆర్ఆర్ మంజూరైన నిధులు, సదాశివ పేట, సంగారెడ్డిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సదాశివపేట ఎంపీపీ బిల్డింగ్ మిగిలిన పనులకోసం 85 లక్షలు మంజూరు చేయాలని కోరారు. బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత పాటించాలని, బైపాస్ రోడ్డు వెడల్పు కోసం చేసిన సర్వే విధంగానే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. సిద్ధాపూర్ రోడ్డు పనులు పూర్తి కాకముందే సంబంధిత కాంట్రాక్టర్ వెళ్లిపోయాడు రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ లు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జీవితానిస్తారు
- గురువులతోపాటు తల్లిదండ్రులను కూడా పూజించాలి



**సదాశివపేట, జులై 10 (సిరి న్యూస్) :** సదాశివపేటకు చెందిన ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి అతని యొక్క తల్లిదండ్రుల పాదాలకు పూజించి నమస్కరించుకోవడం జరిగింది. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు పూజించడమే కాకుండా తల్లిదండ్రులను కూడా పూజించాలన్నారు. టి కాలంలో శ్రావణ కుమారుడు తన తల్లిదండ్రులను భుజాలపై మోసుకుని వెళ్ళడం జరిగింది. నేటి శ్రవణ కుమారుడు తన తల్లిదండ్రుల పాదాలకు పూజించి నమస్కరించాడు. ఇందులో విచిత్రం ఏమిటంటే నాటి కాలంలో తల్లిదండ్రులను తన భుజాలపై మోసుకెళ్లిన వ్యక్తి శ్రవణ కుమారుడే నేడు తల్లిదండ్రుల పాదాలకు పూజించే వ్యక్తి పేరు కూడా శ్రావణ కుమారే. ఈ సందర్భంగా సోలాపురం శ్రావణ కుమార్ మాట్లాడుతూ గురువులతో పాటు తల్లిదండ్రులను కూడా పూజించాలన్నారు. ఎవరికైనా సరే మొదటగా తల్లిదండ్రులే గురువులు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. కనిపించే ప్రత్యక్ష దైవాలే తల్లిదండ్రులేనన్నారు. తల్లిదండ్రుల పాదాలకు పూజించే నమస్కరించడం ద్వారా తాను ఎంతో అదృష్టవంతునిగా భావించుకుంటునన్నారు. తన తల్లిదండ్రులకు, తన గురువుకు కూడా పాదపూజ చేయడం జరిగిందన్నారు. నేటి కాలంలో తల్లిదండ్రుల యోగక్షేమాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వారి యోగ క్షణాలు మనం చూడనట్లైతే మన పిల్లలు కూడా మన యోగక్షేమాలను పట్టించుకోకుండా ఉంటారన్నారు. కర్మ అనేది ఎవరిని వదిలిపెట్టదు. మనం మంచి చేస్తే మంచి వస్తుంది, చెడు చేస్తే చెడు వస్తుంది.

# స్కూలు బస్సు దగ్ధం, తప్పిన ప్రమాదం



**అమీన్ పూర్ జులై 10 (సిరి న్యూస్) :** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డి పేట లోని కళ్యాణ్ ఎస్టేట్ సమీపంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు సంబంధించిన బస్సు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగ దగ్ధమైంది. ఉదయం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన బస్సు కిష్టారెడ్డిపేట కళ్యాణి ఎస్టేట్ వద్ద స్కూల్ పిల్లలను ఎక్కించుకోవడానికి అపార్ట్మెంట్ వద్దకు వచ్చాక అక్కడ పిల్లలను బస్సు ఎక్కిస్తున్న క్రమంలో బస్సు కింద స్పార్క్ అవుతూ మంటలు వచ్చినట్లు అక్కడ ఉన్న వాచ్ మెన్ గమనించి బస్సు డ్రైవర్ కు చెప్పగ బస్సు డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సులో ఉన్న పిల్లలందరిని కిందకు దించి పక్కకు పంపించినాడు. బస్సు పాక్షికంగ కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పారు, ప్రమాదంలో ఎవరికి ప్రాణహాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.





# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో రథోత్సవం
- వేడుకలకు హాజరైన మంత్రి



**ఝరాసంగం జులై 10 (సిరి న్యూస్)** : జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేడుకలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి నాయకులు, అర్చకులు పూర్ణకుంభంతో వేద వేదమంత్రాలు చదువుతూ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శ్రీ దత్త యజ్ఞం ప్రారంభించి పూర్ణాహుతి పాల్గొన్నారు. జ్యోతిర్లింగాలు, దత్తాత్రేయ స్వామి, పంచ వృక్షాలు, శనీశ్వర దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆశీస్సు లు తీసుకున్నారు. తర్వాత గంగా తరంగిణి పుస్తకాన్ని ఆవిష్కరించారు. వైదిక పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వారికి శ్రీ దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దామోదర్ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మంత్రి రాక సందర్భంగా జహీరాబాద్ డిఎస్పి సైదా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీ మహంకాళి మందిరంలో పూజలు, అన్నదాన కార్యక్రమం



**సదాశివపేట. జూలై 10 (సిరి న్యూస్):** సదాశివపేటలోని చాపల కేరి శ్రీ మహంకాళి మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, అభిషేకం, హారతి ఇవ్వడం జరుగుతుంది. అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల సుధాకర్, హనుమంతు, శంకర్, సతీష్, మహేష్, శంకర్, చాపల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణిమ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





**హత్నూర, జులై 10,(సిరి న్యూస్) :** గురు పౌర్ణమి సందర్భంగా ఎం పీ, స్థానిక ఎమ్మెల్యే దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక నిర్వహించారు. హత్నూర మండలం మదారం గ్రామంలో వెలసిన దత్తాత్రేయ స్వామి ఆలయం లో గురు పౌర్ణిమ సందర్భంగా గురువారం మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం పీ మాధవ నేని రఘునందన్ రావు, స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బి జె పి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మురళీ యాదవ్,మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగ ప్రభు గౌడ్, మండల నాయకులు తోట రాజు, బిట్ల మహేష్, కొలని రవి , బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు, నరసింహారెడ్డి, రామచంద్ర రెడ్డి, పండుగా రవి, నరేందర్, మాయిని శ్రీకాంత్, మాయిని వీరేందర్, నవీన్, నర్సాపూర్ సత్యం గౌడ్, ఇబ్రహీం అలీ, ఆసిఫ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

**నారాయణఖేడ్ జులై 10 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ అర్బన్ మరియు రూరల్ పి ఆర్ టి యు టీజీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నాడు ప్రారంభించారు. అధ్యక్షులు పి భీమ్రావు శివరాంనాయక్, ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్, రాజు ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ చాప్టకె, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ పాఠశాల లో పి ఆర్ టి యు 2025 సం, సంబంధించిన సభ్యత్వ నమోదు చేసే కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరితో సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుండు లక్ష్మణ్ చేతులమీదుగా ఉపాధ్యాయులందరికి ఇన్సూరెన్స్ తో కూడిన సభ్యత్వనీ ఇవ్వడం జరిగింది. పి ఆర్ టి యు టి జి సంఘం చేస్తున్న కృషికి ఆకర్షితులై సభ్యత్వ నమోదులో అపూర్వ స్పందన రావడం జరిగింది. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పి ఆర్ టి యు సభ్యత్వాన్ని స్వీకరించారు. రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్మెంట్, హెల్త్ కార్డులు, బదిలీలతో కూడిన ప్రమోషన్లు, ఇప్పిస్తామని తెలిపారు. అలాగే త్వరలోనే గురుకులాల సమయన్నీ మార్పు చేసే విధంగా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలియజేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన వివిధ రకాల జెడ్పి జిపిఎఫ్ ఫార్ట్ ఫైనల్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్ లీవ్స్ ఆర్థికపరమైన బకాయిలను ఈ నెల ఆఖరి లోపు ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలలో జమ అయ్యే విధంగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పి ఆర్ టి యు టి జి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేవిసింగ్, కిఫాయత్అలీ , హనుమండ్లు , మల్లయ్య , చందుబట్ల నర్సింలు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కం పాండురంగారెడ్డి, హమీద్, దుర్గం నరసింహులు, దన్ సింగ్, కవిత వివిధ పిఆర్టియు నాయకులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేయరాదు

- చెత్త వేసిన వారికి జరిమానా

**సంగారెడ్డి మున్సిపాలిటీ జులై 10 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డులో చెత్త సేకరణ జరుగుతుంది. ప్రజలు సహకరించడం లేదు, అలా చేస్తే జరిమానా వేయక తప్పదని, పట్టణ ప్రజలు సహకరించాల్సిందిగా, మున్సిపల్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. సంగారెడ్డి పట్టణం లో మెయిన్ రోడ్ పైన చెత్త బయట వేస్తున్న ఒక వ్యక్తి నీ పట్టుకుని అతనితోనే అక్కడ ఉన్న చెత్త మొత్తాన్ని తీపించడం జరిగింది. అతనికి పెనాల్టీ కూడా వేయడం జరిగింది. ఇందు మూలంగా సంగారెడ్డి పట్టణ ప్రజలకు మరియు వాణిజ్య యజమానులకు తెలియజేస్తూ, ఎవరు కూడా చెత్త బయట వేయకుండా చెత్త బండికి, అందించి సంగారెడ్డి పట్టణాన్ని, పరిశుభ్ర పట్టణంగా మార్చుకుందామన్నారు. సంగారెడ్డి పట్టణ ప్రజలకు, షాపు యజమానులకు, ఆరు బయట, రోడ్ ల పైన చెత్త వేసినట్లయితే వారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది. అని మున్సిపల్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, తెలియజేయడం జరిగింది.

# జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలి

- ఆయిల్ ఫామ్ సాగు నిర్ణీత లక్ష్యాన్ని చేరేలా చూడాలి
- ఫార్మర్ రిజిస్ట్రీ పనులు వేగవంతం చేయాలి
- వ్యవసాయ అధికారులు ఉద్యానవన శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్) :** వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో రైతులతో మమేకమై ఆయిల్ ఫామ్ విస్తరణలో మండలాల వారిగా ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఉద్యానవన శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సునీత, వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులతో మమేకమై జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన ఆయిల్ ఫామ్ విస్తరణ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు . ముందుగా వచ్చిన యూరియా స్టాక్ ను రైతులకు పారదర్శంగా అందించాలన్నారు. ఫెర్టిలైజర్ షాపులను విధిగా తనిఖీలు నిర్వహించాలన్నారు . ఫెర్టిలైజర్స్ ఈపాస్ లో ఉన్న గ్యాప్ మండలాల శాఖ వివరాలు అందించాలి. జిల్లాలో సీడ్స్ ఫెర్టిలైజర్స్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి.జిల్లాలో రైతుబంధు రైతులు వివరాలు అందించాలి. తహసీల్దార్ , మండల వ్యవసాయాధికారులతో జాయింట్ ఎంక్వయిరీ చేయించి రైతులకు రైతు భరోసా అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ పనులు వేగవంతం చేయాలని ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో ఆయిల్ ఫామ్ సాగుకు వాతావరణం అనుకూలంగా ఉంటుందన్నారు. సంగారెడ్డి జిల్లాకు ఈ సంవత్సరంకు 3750 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు ఈ లక్ష్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు సహకారంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకుగాను ప్రతి ఏ ఈ ఓ కు 25 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. మండలాలు వారిగా గోద్రెజ్ ఆగ్రోవేట్ వారి ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సులు నిర్వహించి, సకాలంలో ఆయిల్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ఈ సమీక్షలో ఉద్యానవన శాఖ, మండల వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కోటిలింగేశ్వర మఠంలో లక్ష బిల్వార్చన




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని శ్రీ కోటిలింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం గంగమయ్య గుట్ట నందు గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆశ్రమ పీఠాధితులు షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి పాదపద్మములకు లక్షబిల్వర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గురుపౌర్ణమి రోజు గురుకుల దర్శించడం గురు సందేశాన్ని వినడం గురు పాదపూజ లో పాల్గొనడం ఎంతో సంతోషమని భక్తులు తెలియజేశారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని పూజ గురు వర్యులు షటస్థల 108బ్రహ్మ శివయోగి శివ చార్యవా స్వామి మంగళ ఆశీస్సులు అందిస్తూ భక్తులను సమాజాన్ని సన్మార్గంలో నడిపే గొప్ప శక్తి గురుతత్వానికి ఉందని అన్నారు. అదేవిధంగా శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం ప్రాంగణంలో శ్రీ గురు గంగాధర మంగళ వేదిక నిర్మాణ పనులు ప్రారంభిస్తూ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క నిర్మాణాన్ని సదాశివపేట వాస్తవ్యులు కీ.శే.శ్రీమతి శ్రీ బెజగం నిజాంపూరం చంద్రమ్మ రఘునాథం, జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీమతి శ్రీ నిర్మల-జగదీశ్వర్, సాగర్ కుటుంబ సభ్యులు నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- గురు పౌర్ణిమ సందర్భంగా రంగంపేటలో ప్రత్యేక పూజలు
- నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం జులై 10 (సిరి న్యూస్) :** ప్రజలందరూ రైతులు సుభిక్షంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు గురుపౌర్ణిమ సందర్భంగా కొల్చారం మండల పరిధిలోని రంగంపేట సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు గురువుగారి నుండి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె అన్నారు ప్రజల పక్షాన పోరాడేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు అరిగే



రమేష్ కుమార్ ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి యువత అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆంజనేయులు నర్సింలు నరేందర్ రెడ్డి కాశి టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాధవానంద సరస్వతి ఆశ్రమంలో
# ప్రత్యేక పూజలు

- పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు



**కొల్చారం జులై 10 (సిరి న్యూస్) :** గురు పౌర్ణిమ కార్యక్రమాం సందర్భంగా కొల్చారం మండల పరిధిలోని రంగంపేట సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాధవానంద సరస్వతి ఆశీర్వాదం పొందారు ప్రతి ఒక్కరూ భక్తి భావంతో కలిగి ఉండాలని గురువుల పట్ల ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు గురు పౌర్ణమి పండగ సందర్భంగా వేలమంది భక్తుల మధ్య గురు పౌర్ణిమ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వోల్దాస్ రాధా మల్లేశం గౌడ్ నాయకులు మురళి యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు రాకేష్ మాజీ అధ్యక్షులు దయాకర్ గౌడ్ రాజేందర్ రాకేష్ రమేష్ రాజు భక్తులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కోటి నష్టపరిహారం ఇవ్వాలి




- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్):** ఆచూకీ దొరకని కార్మికుల కుటుంబాలకు 15లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు. పరిశ్రమ యాజమాన్యంను వెంటనే అరెస్టు చేయాలి. ప్రమాద ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి. పాశ మైలారం సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, ఇప్పటివరకు ఆచూకి దొరకని ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు 15 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకు నేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిగాచి పరిశ్రమలో ఇప్పటివరకు 44 మంది మృతి చెందారని, ప్రమాదం జరిగి నేటికీ పదకొండు రోజులైన మరో 8 మంది కార్మికుల ఆచూకీ కని పెట్టకపోవడం దారుణం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో అధునాతన టెక్నాలజీ ఉంటుందని వాటన్నిటిని ఉపయోగించాలని అన్నారు. 8 మంది కార్మికులకు జిల్లా అధికారులు, యాజమాన్యం ప్రతినిధులు ఒక్కొక్క కుటుంబానికి 15 లక్షల చొప్పున పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తుందని, ఈ ప్రయత్నాన్ని మానుకోవాలని లేనిపక్షంలో కార్మికులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం అండగా ఉంటుందని అన్నారు. ఉన్నత స్థాయి కమిటీ, నిపుణుల కమిటీ విచారణ జరిగినప్పటికీ నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ప్రమాద ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటిని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యాజమాన్యంను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం




**ప్రతినిధి, జులై 10 (సిరి న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా సెంట్ ఆంటోనీ హై స్కూల్ విద్యార్థులతో ఏబీవీపీ 77 కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కన్వీనర్ బేగరి.రాజు మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణం కోసం విద్యార్థి పరిషత్ ప్రతిక్షణం విద్యార్థి శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ, వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం అవుతుందని దానికి విద్యార్థులు దేశం వైపు ఉండాలని జాతీయ భావజాలాలు తో పని చేయాలి అన్నారు. తెలంగాణ ప్రాంతంలో 42 మంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అమరులైన కూడా క్షణం క్షణం మా క్షణం క్షణం భరత మాత కే సమర్పణమంటూ ముందుకు వెళ్తున్నది. దేశంలో పరాయి దేశపు సిద్ధాంతం కోసం పనిచేసే సంఘాలు ఉన్నాయి. దేశాన్ని ముక్కలు చేసి కుట్ర చేసే కమ్యూనిస్టు లాంటి విద్యార్థి సంఘాలు ఉన్నా కూడా ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ఏబీవీపీ ఉంది. వరంగల్ గడ్డమీద జాతీయ జెండా కోసం 32 కత్తిపోట్లు తో అమరుడైన విద్యార్థి పరిషత్ కార్యకర్త సామా మోహన్ రెడ్డి ఇలాగా ఎంతో మంది కార్యకర్తలు వారి జీవితాలు ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారు. కొంతమంది విద్రోహ శక్తులు విదేశీ పోకడలతో ముందుకు పోయే విద్యార్థి సంఘాలకు దీటుగా ఏబీవీపీ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతుంది. విద్యా ర్థులు అందరూ కూడా జాతీయ భావజాలం తో ముందుకు పోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నేటికీ ఏబీవీపీ ఆవిర్భవించి 77 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. నగర కార్యదర్శి మహేష్, కృష్ణ, మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్తగిరి ఆశ్రమాన్ని దర్శించుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ నరోత్తం

**జహీరాబాద్, జులై 10 (సిరి న్యూస్):** గురుపూర్ణిమ సందర్భంగా ఝరాసంఘం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో గురువారం మాతృశ్రీ అనసూయ మాత,108 వైరాగ్య శిఖామణి, కుప్పానగర్ గ్రామ శివారులో గల ఆశ్రమంలో విరేశ్వర శివాచార్య హీరే మట్ ధనాసిరి ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం దర్శించుకుని వారికి పూలమాల శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు పొందడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, సిద్దన్న పాటిల్, జి. నర్సింలు, శివకుమార్, బసంత్ పాటిల్, చెంగల్ జైపాల్, బి.దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఎస్ బీఐ మేనేజర్ నాగదీప్తి



**మనోహరాబాద్, జులై 10 (సిరి న్యూస్):** వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా మెరుగైన సేవలు అందించాలని కాళ్ళకల్ ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ నాగదీప్తి, మినీ బ్యాంకు కేంద్రాల ఉమ్మడి జిల్లా మేనేజర్ అమరేందర్ రెడ్డిలు తెలిపారు. గురువారం మండలంలోని కాల్ల కల్ గ్రామంలో ఊట్ల రమేష్ ఏర్పాటుచేసిన ఎస్ బి ఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా డిపాజిట్లు, విత్ డ్రాలు, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పీఎం బీమా యోజన, సురక్ష బీమా యోజన, కిసాన్ యోజన, మనీ ట్రాన్స్ఫర్, అటల్ పెన్షన్ యోజన, జీరో ఖాతాలు తదితర సేవలను అందిస్తామన్నారు. ఎస్ బి ఐ బ్యాంకులలో వినియోగదారులకు ఎలాంటి సేవలు అందుతాయో అలాంటి సేవలే ఈ వినియోగదారుల సేవా కేంద్రం ద్వారా అందుతాయి అన్నారు. బ్యాంకు సెలవు దినాలలో సైతం ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ సేవా కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. ఎస్ బి ఐ ఖాతాదారులు, వినియోగదారులు ఈ సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

- భక్తులకు అన్నదానం నిర్వహించిన మొగుడంపల్లి ఉమారాణి భాస్కర్ పుణ్య దంపతులు





**శివంపేట్, జులై 10 (సిరి న్యూస్):** దేశంలోనే అత్యంత శక్తి పీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహా పూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా, స్థానిక మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, కొడకంచి రవి గౌడ్, రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.